శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

అభివృద్ధిని చూసి మా వెంట వస్తున్నారు ఎంపీ ఆదాల

నెల్లూరు రూరల్,మార్చి4,ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీకి ఊహించని షాక్ తగిలింది.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపికి వరుస షాక్లు తగులుతున్నాయి. సోమవారం 32వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో ఎన్నికల ప్రచారంకు విచ్చేసిన రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్రెడ్డి సమక్షంలో జిల్లా టిడిపి మహిళా ఆర్గనైజింగ్సెక్రటరీ అములు టిడిపికి గుడ్బై చెప్పి వైసీపీలో ఆమె మిత్రబృందంతో చేరింది.అదేవిదంగా టిడిపికి చెందిన ప్రమీల,జిలానీ,మున్నా,దయాకర్ తదితరులు వారివారి మిత్ర బృందాలతో తెలుగుదేశం పార్టీని వీడి రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆఆల ప్రభాకర్రెడ్డి సమక్షంలో 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ సహకారంతో వైసీపీ కండువా కప్పుకున్నారు.దాదాపు 500కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో స్వచ్ఛందంగా చేరిన వారికి రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్రెడ్డిపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇంతపెద్ద సంఖ్యలో పార్టీలోకి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని,వారందరికీ అన్ని విధాలా ఉండగా అండగా ఉంటానని ఆదాల ప్రభాకర్రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోనగర మేయర్ స్రవంతిజయవర్ధన్,విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య,క్లస్టర్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షాకేంద్రాలను తనిఖీచేసిన ఆర్ఐఓ శ్రీనివాసులు

నెల్లూరు,మార్చి4 ప్రభాతవార్త-విద్య జిల్లాలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపద్యంలో పరీక్షా కేంద్రాలను ఇంటర్బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు తనిఖీచేశారు. నగరంలోని బివికే, వశిష్ట, శ్రీవెంకటేశ్వర, నారాయణ కళాశాలలను ఆయన తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సోమవారం నిర్వహించిన ఇంగ్లీషు పరీక్షకు 27548మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26677మంది హాజరు అయా ్యరని, 871మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారన్నారు. తమతో పాటూ జిల్లాలోని అనేక కేంద్రాలను డివిఈఓ, డిఈసీబృందాలు పరిశీలించటం జరిగిందన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్నీ ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. ప్రయివేట్ కళాశాలల నిర్వాహకులు అవకతవకలను పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

అక్రమ నిర్బంధాలకు ఎదురొడ్డతాం..తగ్గేదేలే

నెల్లూరు మార్చి 4, ప్రభాతవార్త-వైద్యం టీడీపీ నేతలపై వైసీపీ చేస్తున్న అక్రమ కేసులు, నిర్బంధాలు, దాడులకి వెనకడుగు వేసేదేలేదని, ఎట్టి పరిస్థితుల్లో తగ్గేదేలేదని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి హెచ్చరించాడు. సోమవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీధర్రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర నియోజకవర్గంలో నారాయణ గెలుపుకి ప్రత్యక్షంగా ప్రచారం నిర్వహిస్తున్న ముప్పాళ్ల విజేతరెడ్డి, టీడీపీ వ్యాపాస్తుల ఇళ్ళు, కాలేజీలకి సంబంధించిన ప్రిన్సిపల్ల ఇళ్ళపై దాడులు చేయడం దారుణమన్నాడు. కేసులు పెడతాం, దౌర్జన్యాలు చేస్తాం, అరెస్టులు చేస్తామంటే, వైసీపీ నేతలారా మీ బుద్ధ బెదిరింపులకి భయపడే లేదని ఆయన హెచ్చరించాడు. వైసీపీ నిషేధాజ్ఞలనలను ఎవడూ పట్టించుకోడన్నాడు. జీర్ణించుకోలేని జగన్ ఇష్టారీతిన బరితెగించి వేధింపులకు గురిచేస్తున్నాడని విమర్శించాడు. దానికి ఉదాహరణే మాజీమంత్రి పొంగూరు నారాయణనన్నాడు. టీడీపీకి వెన్నుముకని ఆయన ఎలాంటి వివాదస్పదుడుకాదన్నాడు. చంద్రబాబుని నమ్మి ఆపార్టీ నుంచి ప్రజలకు సేవచేస్తున్నాడన్నాడు. నారాయణ ఐదేళ్ళలో ఎన్ని కేసులు పెట్టారో లెక్కేదని శ్రీధర్రెడ్డి అన్నాడు. రాష్ట్రంలో అనేక పోలీసుస్టేషన్లలో కేసులు నమోదు చేశారని ఆయన ఆరోపించాడు. నారాయణ కాలేజీల్లో ఎక్కడ ఏమి జరిగినా నారాయణపై కేసు నమోదు చేయడమే వైసీపీ అండతో కేసులు నమోదు చేశారన్నాడు. ఇటీవల నారాయణ మెడికల్ కళాశాలలో డ్రగ్స్ ఉన్నాయని దాడులు, అయితే అక్కడ ఏమిలేవని, దాడులకు వచ్చిన అధికారులు ఇక్కడ ఏమిలేవని, ప్రాథమిక సమాచారం మేరకు తనిఖీలు చేపట్టామని కూడా బరితెంచి చెప్పకుండా వెళ్ళిపోయే అధికారులన్నాడు. మరో నాలుగురోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతోందని, ఈ తరుణంలో నగరంలో టీడీపీలో కీలకపాత్ర పోషిస్తున్న ముప్పాళ్ళ విజేత మీద జరిగిన పోలీసుల దాడి, అక్కడ పోలీసులకి దొరికింది రూ.20వేలన్నాడు. ఏ ఇంట్లో ఈరోజు రూ.20వేలు ఉండవాని ఆయన ప్రశ్నించాడు. ఆమె బెడ్రూమ్, కిచెన్లలో సోదాలు, దాంతోపాటు ఆడిటర్ల, వ్యాపారులపై ఇళ్ళపై దాడులు చేశారని, కొంతమంది వద్ద దొరికిన నగదుకు లెక్కలు చూపించానా కూడా వారిని సైతం పోలీసులు తీసుకెళ్లడం సమంజసం కాదన్నాడు. రాష్ట్రంలో కొంతమంది అధికారులైన సీతారామాంజనేయులు, కొల్లి రఘురామ్రెడ్డి ఉన్నారని, వాళ్ళ ఆదేశాలతో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నాడు. ఈ జిల్లాలో ఇద్దరు పోలీసు అధికారులు వారు వేసుకున్నది పోలీసు యూనిఫామా లేక వైసీపీ కండువానో అర్థం కావడంలేదని ఎమ్మెల్యే ఆగ్రహాన్ని వ్యక్తంచేశాడు. 90శాతం పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్నాడు. ఇద్దరు పోలీసు అధికారులు చేస్తున్న అవినీతి, వారు చేసే పనులను రెండురోజుల్లో వారి జాతకం బయటపెడతానన్నాడు. మాసభలని అడ్డుకుంటూ జనసేన, టడీపీ నేతలని బెదిరిస్తున్నారన్నాడు. వైసీపీలో ఇష్టారాజ్యంగా ఏపీలో వ్యవహరిస్తోందన్నాడు. ప్రజాస్వామ్యం బ్రతకాలన్నా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలన్నా ఏపీలో ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టాలని ఎన్నికల కమిషన్కి లేఖ రాస్తానన్నాడు. వాలంటీర్లు రూ.5వేల జీతానికి గొడ్డు చాకిరీ చేస్తున్నారని, టీడీపీ జనసేన అధికారంలోకి రాగానే 20లక్షలు ఉద్యోగాలు వస్తాయన్నాడు. చదువుని బట్టి ఉద్యోగాలు ఇస్తామన్నాడు. ఎన్ని వేధింపులకు గురిచేసినా, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, 75శాతం ఓటింగ్తొ 160 అసెంబ్లీ స్థానాలు, 25ఎంపీ స్థానాలు గెలవబోతోందన్నాడు. జగన్ దారుణంగా ఓడిపోతాడని ప్రశాంత్కిషోర్ చెప్పారన్నాడు. నేను కూడా ఇదే చెపుతున్నానని ఆయన అన్నాడు.

కాపు సోదరులు భారీగా తరలివచ్చి మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందం

కావలి, మార్చి 4 ప్రభాతవార్త కాపు సోదరులు భారీగా తరలివచ్చి తనకు మద్దతు ఇచ్చి అండగా నిలబడ తామని హామీ ఇవ్వడం ఎంతో ఆనందంగా వుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి తెలిపారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో కాపుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాపు సోదరులందరూ మూడోసారి ముచ్చటగా గెలిపించు కుంటామని, అధైర్యపడాల్సిన అవసరం లేదని కాపు నేతలు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డిని గజమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తనకు రాజకీయ బిక్ష పెట్టింది మెగాస్టార్ చిరంజీవి అని గుర్తు చేశారు. ఆనాడు తనకు కాపు సోదరులే అండగా నిలిచారన్నారు. కాపు సోదరులను ఏనాడు తాను కించపరిచే వ్యాఖ్యలు చేయలేదన్నారు. కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ఖండించారు. కాపులకు జగనన్న పెద్దపీట వేశారన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా, తనను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. కావలి నియోజకవర్గంలోని కాపు నేతలు తరలివచ్చి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

ఆనం రామనారాయణరెడ్డితో భేటీ అయిన వీపిఆర్



నెల్లూరు మార్చి 4, ప్రభాతవార్త -వైద్యం మాజీమంత్రి, వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డితో వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న రామనారాయణరెడ్డి నివాసంలో ఆయనని మర్యాదపూర్వకంగా వీపిఆర్ భేటీ అయ్యాడు. వీపిఆర్కి, రామనారాయణరెడ్డి శాలువా కప్పి, పూలబొక్కే అందచేసి సన్మానించాడు. ఎన్నికల రానున్న దృష్ట్యా వారిపురు రాజకీయ పరిస్థితులపై చర్చించుకోవడం జరిగిందని తెలిసింది. ఈ భేటీలో ఆయనతోపాటు డిప్యూటీమేయర్ పోలుబోయిన రూప్కుమార్యాదవ్, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి టిడిపి : సోమిరెడ్డిచంద్రమెహన్రెడ్డి

ముత్తుకూరు,మార్చి4,ప్రభాతవార్త జరగబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం జరుగుతుందని మాజీమంత్రి సోమిరెడ్డిచంద్రమోహన్రెడ్డి అన్నారు.సోమవారం సాయంత్రం బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని తాళ్లపూడి పంచాయతీ కప్పలదొరువులో నిర్వహించారు.ముందుగా వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారేతల ప్యాకేజీ సంబంధించి 43వేల రూపాయలుజీవోను తీసుకుని రావడం జరిగిందని స్థానిక మంత్రి ఆజీవోను సవరించి 25వేల రూపాయల లెక్కన పంపిణీ చేశారన్నారు.అధికారంలోకి రాగానే మిగిలిన 18వేల మొత్తాన్ని అధికారంలోకి రాగానే అందిస్తామన్నారు.కంటైనర్ టర్మినల్ ఎట్టిపరిస్థితుల్లో మూసేందుకు మేము ఒప్పుకోమన్నారు.ఆదాని పోర్టులో పనిచేస్తున్న ఇద్దరు మనుష్యులు చనిపోతే వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 50లక్షలు,ఒక ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎలక్షన్స్ దగ్గర పడేకొద్ది ప్రజాస్పందన ఎక్కువ వస్తుందని మళ్లీ నియోజకవర్గంలో పోటీ చేసి గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు బొమ్మి సురేంద్ర,మండలపార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్రెడ్డి, మునిరెడ్డి,మల్లి కార్జున యాదవ్,అక్కయ్యగారి ఏడుకొండలు,స్థానిక నాయకులు శ్రీనివాసులు,సిద్దయ్య,మైనార్టీ నాయకులు ఆలిముత్తు,అబ్దుల్ షఫీఉల్లా,తిరుమలశెట్టి సతీష్,రమేష్శర్మ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

నెల్లూరు అర్బన్,మార్చి4,ప్రభాతవార్త జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించి నాణ్యమైన పరిష్కారాలు చూపించాలనిజిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం లో డిఆర్ఓ లవన్న,జడ్పి సీఈవో కన్నమనాయుడు,డిపిఓ సుస్మితతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినతి పత్రాలను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోఆ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులను నాణ్యమైన పరిష్కారాలు అందించాలని,ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి,డిఎంహెచ్వో పెంచలయ్య, ఇరిగేషన్, విద్యుత్శాఖల ఎస్ఈలు కృష్ణమోహన్, విజయన్,డిసిహెచ్ఎస్ రమేష్నాథ్ తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ గిరిజన మహిళ కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహారదీక్ష

నెల్లూరు అర్బన్,మార్చి4,ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం నెల్లూరు కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు.గతకొంత కాలంగా ఉదయగిరి నియోజకవర్గ వరికుంటపాడు మండలంల అదే పంచాయతీలోని గిరిజన కాలనీ నివాసి అయిన సవరం మాల్యాద్రి 6నెలల నుండి నెల్లూరు సెంట్రల్ జైలులో అక్రమ ఫోక్సో కేసు కట్టిజైల్లో మగ్గుతున్న విషయం కొంతకాలంగా తెలిసిందే.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బాధితులు రిలే నిరాహార దీక్ష ప్రారంభించగా ఆమెకి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ నిలబడింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డిఎల్ శేఖర్ మాట్లాడుతూ గత 6నెలలుగా జైల్లో మగ్గుతుంటే అతనికి చార్జిషీట్ వేసినందుకు బెయిల్ మంజూరు కాక ఉంటే ఈ విషయంపై పలుమార్లు ఎస్పీని కలిసిన వారు డిఎస్పీ కలవమన్నారు.డిఎస్పీని కలిసినా సమాదానం ఎప్పడం వలన అనంతరం ఆయనపై అధికారి అయిన కందుకూర్ సబ్కలెక్టర్ విద్యాధరి ఐఏఎస్ని కలిసి వివరించగా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేనందున ఈ రోజు మరలా నెల్లూరు జిల్లాలోని కలిసి విషయమంతా విన్నవించడంజరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఎస్సీఎస్టీ అట్రాసిటీ కమిటి మెంబర్ చౌటురు సీనయ్య,యువజన విభాగం జిల్లా కన్వీనర్ మాణిక్యాల నాగరాజు,జిల్లా ట్రెజరర్ మేకల సులోచన,జిల్లాలోని వివిధ మండలాల కార్యకర్తలు బాధితులు పాల్గొన్నారు.

కోవూరు టిడిపి అభ్యర్థిని నేనే : పోలంరెడ్డి దినేష్రెడ్డి

బుచ్చి మార్చి 4ప్రభాతవార్త కోవూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిని నేనే అని పోలంరెడ్డి దినేష్రెడ్డి స్పష్టం చేశారు.బుచ్చిరెడ్డిపాళెంలోని 5 వవార్డులో ప్రతి అడుగు ప్రజలకోసమే కార్యక్రమంలో ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు, మాజీ మంత్రి నారాలోకేష్ ఆశీస్సులతో సుమారు ఒకటిన్నార సంవత్సరం నుండి నియోజకవర్గం మొత్తం పర్యటిస్తు ప్రజల కష్టనష్టాలు తెలుసుకుంటున్నానని అన్నారు. కొంతమంది కావాలని రకరకాలు పుకార్లతో కన్ఫీజ్ చేయాలని లేని పోని ప్రచారం చేస్తున్నారని దానిని నమ్మవద్దని అన్నారు. మంగళగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి జయహో బిసి సభ జరగనుండి దాని కోసం కోవూరు నియోజవకర్గం నుండి మంగళవారం తరలిరావాలని పిలుపునిచ్చారు. బిసినాయకులు పెద్దఎత్తున తరలిరావాలని మంగళగిరిలోని రంగాయూనివర్సిటీలో జరిగే ఈకార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డిపాళెం 5 వవార్డులో పర్యటిస్తుంటే ప్రజలు విశేష ఆదరణ చూపిస్తున్నారని....రాబోయేది తెలుగుదేశం పార్టీయేనని వారు అంటు ఆశీర్వదిస్తున్నారని చెప్పారు.మైనార్టీలకు పెద్ద పీట వేసింది తెలుగుదేశం పార్టీయేనని చెప్పారు. చంద్రబాబునాయుడు కాబోయే ముఖ్యమంత్రి అని ఆయన పేర్కున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య ,జిల్లా బిసి నాయకులు బత్తల హరికృష్ణా,జూగుంట పురుషోత్తమ్, వల్లూరు రాఘవరెడ్డి,కౌన్సిలర్ కళ్యాణ్, వల్లూరు శ్రీనివాసులు, మహేష్నాయుడు,శివా మైనార్టీనాయకులు బచ్చాభాయి,అహ్మద్భాషా,సర్దార్,అక్తర్,షబ్బీర్,జాఫర్ బాయి తదితరులు పాల్గొన్నారు.

తెలుగురాయి పురంలో బాబు షూరిటీ,భవిష్యత్తు గ్యారెంటీ

కలువాయి మార్చి 4ప్రభాతవార్త మండలంలోని తెలుగురాయి పురంలో సోమవారం బాబు ష్యూరిటీ ,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కురుగొండ్ల ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ ప్రచరించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం సూపర్6 ద్వారా చంద్రబాబునాయుడు సంక్షేమపథకాలను అన్ని రంగాల వారికి సముచిత న్యాయం జరిగే విధంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కురుగొండ్ల అన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఏ రంగంలో వారికి కూడా పూర్తి స్థాయిలో న్యాయం చేసిన దాఖలాలు లేవని అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు పాలనలో పేదలకు,బడుగు బలహీన వర్గాలవారికి నిత్యం అందుబాటులో ఉండి లాభసాటిగా మేలు కలిగించే పలు సంక్షేమపథకాలను జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థ అయిన సచివాలయాన్ని బ్యాంకులకు తాకట్టుపెట్టిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబునాయుడ్ని ఆదరించి తెలుగుదేశం జనసేన పార్టీ మద్దతు దారుల అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు,క్లస్టర్,1,2 ఇన్చార్జిలు,కిషోర్రెడ్డి, జగదల్నాయుడు, కలువాయి టౌన్ అధ్యక్షులు చిల్లకూరు ప్రసాద్,జనసేన మండలాధ్యక్షులు మనోహర్, స్థానిక నాయకులు ఆర్ నారాయణరెడ్డి,బి నారాయణరెడ్డి, రాణా, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

స్మశానాన్ని సైతం వదలని మైనింగ్ మాఫియా- అడ్డుకున్న స్థానికులు

సైదాపురం, మార్చి 4, ప్రభాతవార్త సైదాపురం మండలంలో రోజురోజుకు అక్రమ మైనింగ్ మాఫియా బరితెగించి పోతుంది. అడిగే వారు కాని, అడ్డుకునే వారు గాని లేకపోవడంతో మండలంలో ఉన్న ప్రభుత్వ పట్టా భూములను సైతం వదలకుండా ఎక్కడ పడితే అక్కడ యంత్రాలతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారు. అక్రమ మైనింగ్పై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కనీసం పట్టించుకోక పోవడంతో మైనింగ్ మాఫియా ఆగడాలు ఎక్కువై పోయాయి. సాక్షాత్తు సైదాపురంలో ప్రభుత్వం కార్యాలయాల సమీపంలో ఉన్న క్రిస్టియన్ సమాధులను సైతం వదలకుండా ఇష్టానుసారంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. దీంతో స్థానిక ప్రజలు ఆదివారం రాత్రి అక్రమ తెల్లరాయి తవ్వకాలను అడ్డుకుని రెండు జేసీబీ మిషన్లకు పోలీసు స్టేషన్లో అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న అధికారులు,

ప్రజాప్రతినిధులు అక్రమ మైనింగ్పై చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు ఆగడాలు ఎక్కువై పోయాయని, దీంతో సైదాపురం నాశనం అయిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్మశాన వాటికలో పెద్దపెద్ద గుంతలు చేసి అక్రమ మైనింగ్ నిర్వహించిన వారిపై పోలీసులు మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు క్రైస్తవ మతస్తులు తెలిపారు.

నేదురుమల్లి,మేరిగలకు ఘన స్వాగతం పలికిన "గుండు'

రాపూరు,మార్చి04ప్రభాతవార్త : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త,రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి,స్థానకి సంస్థల యంఎల్‌సీ,రాష్ట్ర శాసనమండలి విప్ మేరిగ మురళీధర్‌ను రాపూరు పట్టణ వైసిపి ఆధ్యక్షుడు గుండు రాఘవయ్య, ఆయన కుమారుడు వైసిపి యువజన నాయకుడు గుండు బాస్కర్‌లు,శాలువా కప్పి,పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, మేరిగ మురళీధర్‌తో కలసి గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శాంతిభద్రలపై అపోహలు వద్దు

కందుకూరు,మార్చి4,ప్రభాతవార్త : కందుకూరు నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయంలో అసత్య ప్రచారాలను నమ్మవద్దని,తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమదృష్టితో ప్రాధాన్యత ఉంటుందని టిడిపి పార్టీ నాయకులు పేర్కొన్నారు.టిడిపి పిలుపుమేరకు శంఖారావం కార్యక్రమంలో భాగంగా,నియోజకవర్గ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య సోమవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని వాసవీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు.ఆర్యవైశ్యులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించింది టిడిపి పార్టీయే అని సౌజన్య అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో రకరకాల చట్టాలు,పన్నుల పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టిందని తెలిపారు.ఇంటింటికి సంక్షేమ పథకాలు,ఊరూరా అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిందేనని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో కందుకూరు నుంచి ఇంటూరి నాగేశ్వరరావు పోటీ చేస్తారని,ఆయనకు మద్దతుగా ఇవ్వాలని సౌజన్య కోరారు.

లింగసముద్రంలో బుర్రా మధుకు ఘనస్వాగతం

కందుకూరు,మార్చి04,ప్రభాతవార్త : కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా మండల కేంద్రమైన లింగసముద్రం గ్రామానికి విచ్చేసిన బుర్రమధుసూదన్ యాదవ్‌కు లింగసముద్రం మండల ప్రజలు ఘనస్వాగతం పలికారు.గ్రామంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీగా బయలుదేరి వేముల అంజయ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల పరిచయ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుర్రా మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకి తోడుగా,అందుబాటులో ఉంటానని,ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషిచేసి జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయాలని 2024లో జగన్మోహన్‌రెడ్డి మరళా సీఎం చేయాలని,కందుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఎంతో ఉందని కార్యర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు.అనంతరం అన్ని పంచాయతీల ప్రజలను పరిచయం చేసుకోవడం జరిగింది.

25 కుటుంబాల వారు టిడిపిలో చేరిక

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : కావలి పట్టణ 31వ వార్డు మాజీ కౌన్సిలర్ దామా కుసుమకుమరి, మాజీ పార్లమెంట్ కార్యదర్శి దామా మాల్యాద్రినాయుడుల ఆధ్వర్యంలో సోమవారం బడుగు, బలహీన వర్గాలకు చెందిన 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కావలి అసెంబ్లీ టిడిపి అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి వారికి పార్టీ కండువలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. తనకు మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కావ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు విభాగం నాయకుడు జక్కంపూడి తిరుమలరావు, దార్ల మాధవి, పార్లమెంట్ కార్యదర్శి మంచాల ప్రసాద్, వార్డు అధ్యక్షులు మక్కెన హరి, వార్డు ప్రధాన కార్యదర్శి మద్దసాని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఈ దాడులు రాజకీయ కుట్రే

నెల్లూరు మార్చి 4,ప్రభాతవార్త-వైద్యం : టీడీపీ నేతలపై నెల్లూరు నగరంలో జరుగుతున్న దాడులు వెనుక వైసీపీపార్టీ రాజకీయ కుట్రలో భాగ¨మేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆరోపి ంచాడు. సోమవారం నగరంలోని గుప్తాపార్కు సమీపంలో ఉన్న సుబ్బా రావు కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహి ంచా డు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వైసీపీ భూస్థాపితం అయిపో తుందనే భయంతో జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడు తున్నాడన్నాడు. పునీత్‌క్ష అనే వ్యక్తి జూన్‌లో 92 బస్సులు రిజిస్ట్రేషన్ అయినాయని అప్పటి నుంచి రిజిస్రే ్టషన్ గురించి అధికారుల ఏమిచేస్తున్నారని ఆయన ప్రశ్నించాడు. ఇప్పటివరకు అధికారులు ఊరుకుని ఇప్పుడు దాడులు నిర్వహించడం చూస్తూంటే ఇందులో రాజకీయ కుట్ర ఉందని ఇట్టే అర్థం అవుతోందన్నాడు. నాలు గున్నరేళ్ళుగా టీడీపీ నేతలపై దాడులు వైసీపీ చేస్తూనే ఉందని, ఇక మిగిలింది రెండునెలలేనని నీ పైశాచిక దాడులకు భయపడేవాడెవడూ లేడన్నాడు. నారాయణ గెలుపుని అంగీకరించలేకే ఈ దాడులకు పాల్పడుతున్నారన్నాడు. రానున్న ఎన్నికల్లో ఈ జిల్లాలో పదికి పదికి స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంటుందని ధర్మవరం చెప్పాడు.

ఉలవపాడు నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏవీపీ చంద్రారెడ్డి

ఉలవపాడు, మార్చి4, ప్రభాతవార్త : ఉలవపాడు మండల నూతన తహశీల్దార్‌గా ఏవీపీ చంద్రారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా కందుకూరు నుంచి ఉలవపాడుకు బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహశీల్దార్ కే.రవిబాబు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు డీఏఓ గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం, ఆదాయ దృవపత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం వీఆర్వోలు, వీఆర్ఏ రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొని నూతన తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మెతుకు రమేష్ మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే విష్ణు

బిట్రగుంట, మార్చి 4 ప్రభాతవార్త : బోగోలు మండలం బిట్రగుంటకు చెందిన మెతుకు రాజేశ్వరి భర్త మెతుకు రమేష్ సోమవారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి రమేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్, మండల కన్వీనర్ తూపిలి పెంచలయ్య భార్యను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. అలాగే ఇటీవల థామస్ ఏంజెల్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు వెంట గనేశం రమేష్‌రెడ్డి వున్నారు.

జయహో బీసీ సభకు వెళ్లే ముందు ఒక్కసారి ఆలోచించండి

నెల్లూరు టౌన్, మార్చి 4, ప్రభాతవార్త : బీసీలకు జనాభా ప్రతిపాదికన త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సీట్లు సాధించలేని అయోమయ పరిస్థితుల్లో జయహో సభకు వెళ్లే ముందు బీసీ సోదరులు ఒకసారి ఆలోచించాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఒట్టూరు సంపత్ కుమార్ యాదవ్ నేడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలో జరిగే టీడీపీ జయహో బీసీ సభకు ఆ పార్టీలోని బీసీ నాయకులు, కార్యకర్తలు వెళ్లే సన్నాహాల్లో ఉన్నారని ఒక్కసారి ఆలోచించి అడుగు ముందుకు వేయాలని ఆయన కోరారు. ఆరు పార్లమెంటు స్థానాల పరిధిలోని 35 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇప్పటికి కేవలం రెండు సీట్లనే టీడీపీ బీసీలకు కేటాయించిందని బీసీల జనాభా ప్రతిపాదికన సీట్లు సాధించేందుకు ప్రతి ఒక్క బీసీ సోదరులు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీపై సీట్లు సాధించేందుకు ఒత్తిడి పెంచే ప్రయత్నం చేయకుండా జయహో బీసీ అనడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ ఇప్పటికే రెండు బీసీలకు కేటాయించిందని, తెలుగుదేశం పార్టీ ఇప్పటి వరకు ఒక్క సీటు బీసీలకు ప్రకటించలేదని అన్నారు. ఇంత అన్యాయం జరుగుతుంటే ప్రశ్నించకుండా మంగళగిరికి ఎలా ప్రయాణమవుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఇటీవల నెల్లూరులో జరిగిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి టీడీపీ నేతలు కూడా హాజరయ్యారని, తమ పార్టీ అధిష్టానం వైసీపీ కన్నా ఒక్క సీట్లు తక్కువ ఇచ్చినా పదవులకు రాజీనామా చేస్తామని కూడా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. రాజీనామా చేయమని మేం కోరడం లేదని, దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తేవాలని మాత్రమే కోరుతున్నానని అన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే బీసీలకు సీట్లు కేటాయింపులో న్యాయం చేస్తుందో ఆ పార్టికి మద్దతు ఇచ్చే విధంగా బీసీలందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

అంకమ్మ తల్లిని దర్శించుకున్న కావ్య

అల్లూరు, మార్చి 4 ప్రభాతవార్త : అల్లూరుపేటలో అంకమ్మ తల్లి గ్రామోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. కావలి తెలుగుదేశం పార్టీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి గ్రామోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కావ్య కృష్ణారెడ్డి అల్లూరుపేటలో వెలసి వున్న అంకమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు అల్లుడైన నేను అంకమ్మ తల్లిని దర్శించుకోవడం సంతోషంగా వుందని తెలిపారు.టిడిపి శ్రేణులు, స్థానికులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పలగాటి శ్రీనివాసులురెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట వెంకట చైతన్యరెడ్డి, బిట్రగుంట వెంకటేశ్వర్లరెడ్డి, దయాకర్,కత్తుల శ్రీకాంత్, శివరామిరెడ్డి, దయాకర్‌రెడ్డి, మేడా శ్రీనివాసులురెడ్డి, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

దొడ్ల కోదండరామిరెడ్డి కృషి అభినందనీయం

బుచ్చి మార్చి 4ప్రభాతవార్త : పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో సీనియర్‌నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి కృషి అభినందనీయమని ఎంఇఒ పాతపాటి ఎ ెం ి ట ం త ్న ం ప్రశంసించారు.బుచ్చిరెడ్డిపాళెంలోని బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం పదోతరగతి విద్యార్థులకు పరీక్షాసామాగ్రి పంపిణి చేసిన సందర్భంగా కోదండరామిరెడ్డిని అభినందించి ఆయనకు శాలువాకప్పి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పొన్నలూరు సునీలమ్మ,చిన్నారెడ్డి వినితమ్మ ఈ పాఠశాలలో చదివారని పదోతరగతి చదివి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వారి సహకారంతో విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. పదోతరగతిలో విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత, జిల్లా రిసోర్స్‌గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, సిఆర్‌పి మల్లేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

6వ తరగతికి ధరఖాస్తు చేయండి

వలేటివారిపాలెం మార్చి 4 ప్రభాతవార్త : చుండి మోడల్ స్కూలులో 2024-25 ఏడాదికిగానూ 6వ తరగతిలో ఇంగ్లీషుమీడియంలో ప్రవేశానికి అర్హులనుంచి ధరఖాస్తులు కోరుచున్నారు.అర్హత ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు సీఎస్ఈ.ఏపీ.జీవోవి.ఇన్ అను వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తుచేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీవెంకటేశ్వరన్ సూచించారు.ఏప్రిల్ 21న ఉదయం 10గంటలకు 5వ తరగతి స్థాయిలో తెలుగు/ఆంగ్లమాధ్యమాల్లో ప్రవేశపరీక్ష నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు.ఇందు కోసం ఓసీ,బీసీ అభ్యర్థులు రూ.150లు, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు రూ.75లను పరీక్ష పీజుగా మార్చి 31 వరకు నెట్‌బ్యాంకింగ్,డెబిట్/క్రెడిట్ కార్డుల ఉపయోగించి పేమెంటు గేట్ వే పద్ధతి ద్వారా చెల్లించవచ్చన్నారు. 2023-24లో 5వతరగతి చదువుతూ,01.09.2012 నుంచి 31.08.2014 సంవత్సరాల మధ్య జన్మించిన విద్యార్థులే అర్హులని వెంకటేశ్వరన్ తెలిపారు.ప్రభుత్వ నిబందనలమేరకు రిజరు ్వడు కేటగిరీలకు వయోపరిమితిలో సడలింపు ఉందని తెలిపారు.పూర్తి వివరాలకు 8184854 200/7032996518 అను పోన్ నంబర్లులో సంప్రదించాలని ప్రిన్సిపల్ సూచించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

విద్యార్థులకు సామాజిక అంశాలపై పోటీలు

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : సేవియర్స్,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సోమవారం కావలి పట్టణం గాయత్రినగర్‌లోని నలంద ఇంగ్లీషు మీడియం హైస్కూలులో విద్యార్థులకు మహిళలకు చెందిన వివిధ సామాజిక అంశాలపై పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవియర్స్ మహిళా విభాగం సభ్యులు నవ్య మాట్లాడుతూ ఈ నెల 2వ తేది నుండి 8వ తేది వరకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా మహిళా సాధికారిక, మహిళలకు సంబంధించిన వివిధ అంశాల మీద అవగాహన సదస్సులు, పాఠశాలలో వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రెడ్‌క్రాస్ బాధ్యులకు, నలంద స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవియర్స్ సభ్యులు ఆకాంక్ష, కీర్తన,కృతిక, ధాత్రి, శ్రావ్య, కీర్త, స్రవంతి, దీపిక, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాలుగా రెవెన్యూ ఉద్యోగుల కల నెరవేరింది

నెల్లూరు అర్బన్,మార్చి4,ప్రభాతవార్త : జీవో ఎమ్ఎస్ నెం.81ద్వారా జూన్ 20వ తేదీన రెవెన్యూ డే జరుపుకోవడానికి జీవో ఇవ్వడం ఒక చరిత్ర అని అల్లంపాటి పెంచలరెడ్డి అన్నారు.రెవెన్యూడే రోజున రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు చేసిన సేవలను కోనియాడుతూ ఆ రోజు మండలస్థాయిలో జిల్లాలో వారిని సత్కరించుకునే అవకాశం రావడం ఒక చరిత్ర అని రెవెన్యూ డిపార్ట్మెంట్ ద్వారా ప్రజలకు తెలియచేసే అవకాశం రావడం చిన్న విషయం కాదన్నారు.దశాబ్దాలుగా రెవెన్యూ ఉద్యోగుల కల ఈ రోజు నెరవేరిందని ఇందుకోసం విశేష కృషి చేసిన ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజుకిప్రత్యేక కృతజ్ఞతులు తెలిపారు.రెవెన్యూ శాఖ కృషిని ఎన్నటికీ మరవకూడదని అల్లంపాటి పెంచలరెడ్డి,కె.డానియల్,పీటర్ రావ్ అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు,మార్చి4 ప్రభాతవార్త-విద్య : ఈ నెల 8న అఖిలబ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించటం జరుగుతుందని వేదిక జిల్లా అధ్యక్షులు మైలవరపు మురళీమోహన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ,ప్రయివేట్,వ్యాపార, రాజకీయ,సాంస్కృతిక, కళారంగాలతోపాటూ రిటైర్డ్ ఉద్యోగుల్లో ఉత్తమ, విశిష్ట సేవలు అందించిన వారిని సత్కరించటం జరుగుతుందన్నారు. అర్హత గల బ్రాహ్మణ మహిళలు వేదిక అసోసియేట్ అధ్యక్షులు శ్రీకంఠ రఘుకిషోర్ 9392342326 కు కాల్‌చేసి వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

దళిత గిరిజన పిల్లల డబ్బులు దారి మళ్ళించడం తగునా

నెల్లూరు అర్బన్,మార్చి4,ప్రభాతవార్త :పోస్కో చట్టానికి గురైన దళిత గిరిజన పిల్లలు డబ్బులు దారి మళ్లించడం తగునా జగనన్నా అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.స్పందించిన కలెక్టర్ ప్రభుత్వానికి సమస్యను తెలియజేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమిత జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ జిల్లాలో పోస్కో యాక్ట్,ఎస్సీ,ఎస్టీ చట్టాల కింద గురైన దళిత గిరిజనుల బాలికలకు ఇచ్చే నష్టపరిహారం దాదాపు సంవత్సరం నుండి ఇవ్వకపోగా 6నెలల క్రితం మంజూరు అయిన 36లక్షల ఇతర పథకాలకు ఉపయోగించుకోవడం తగునాఅన్నారు.పోలీసులు విచారణ,కోర్టు విచారణ రావాల్సినప్పుడు చార్జీల ఖర్చులు కూడా లేకుండాపోతున్నాయన్నారు.ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించినా చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు.అధికారులు కూడా నిస్సాహాయత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

రైతు భరోసా కేంద్రంలోని ఎరువుల నిల్వలు పరిశీలన

సైదాపురం, మార్చి4, ప్రభాతవార్త : మండల పరిధిలోని పాలూరు రాజుపాలెం, అనంతమడుగు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ఎరువుల నిల్వలలను మండల వ్యవసాయాధికారి హైమావతి సోమవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందాలంటే ప్రతి రోజు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట వ్యవసాయ సహాయకులు శ్యామ్, రాజారావు, రైతులు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థిని గెలిపిస్తాం

ముత్తుకూరు,మార్చి4,ప్రభాతవార్త : జరగబోయే ఎన్నికల్లో జనసేన,టిడిపి ఉమ్మడి అభ్యర్థిని సర్వేపల్లి నియోజకవర్గంలో గెలిపిస్తామని అన్నారు.ఈ సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోపార్టీ బలోపేతం అవుతుందని ఆదివారం ముత్తుకూరులో జరిగిన సభ విజయవతమైందని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతులు తెలుపుతున్నామన్నారు.ఎన్ని కష్టాలు వచ్చినా సరే కష్టపడి జెండా మోసినవారికి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.యువత జనసేనపైనే ఎక్కువ మక్కువ చూపుతుందన్నారు.వైసీపీ పాలనలో అవినీతి ఎక్కువైందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిలకంగారి కసుమూరు,శ్రీనివాసులు,పి.అంజి,కె.గిరిధర్,బి.సురేష్‌నాయుడు,రాజాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్వరాజ్ మజ్దా వాహనము వేలం

నెల్లూరు అర్బన్,మార్చి4,ప్రభాతవార్త : నెల్లూరు కలెక్టరేట్‌లోని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయాల గల వాడుకలో లేని స్వరాజ్ మజ్దా వ్యాన్ (ఎ.సి) ఎపి 14ఎన్ 2797 మోడల్ (2008) వాహనము యదాస్థితిలో వేలం వేయనున్నట్లు జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కె.సదారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీ ఉదయం11గంటలకు నెల్లూరు కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో గల జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో వేలం పాటు జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ వేలంపాటలో పాల్గొన్నవారు ధరావత్తు సొమ్ము రూ.25వేల జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి ఎల్లూరు వారి పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపంలో ఈ నెల 6వ తేదీ సాయంత్రం 5గంటలలోపు కార్యక్రమాల్లో ఆడియో,వీడియో సూపర్‌వైజర్‌కు అందజేసి తగు రశీదు పొందాలన్నారు.ధరవత్తు చెల్లించిన వివరాలు కోసం 9618432664 సెల్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.వేలంపాటలో వాహనాలు దక్కించుకునేవారు ఆదే రోజు పూర్తినగదు మొత్తంతో 18శాతం జిఎస్టీ కలిపలి చెల్లించి వాహనాన్ని స్వాదీనం చేసుకోవాలని,మిగిలిన ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

నెల్లూరు అర్బన్,మార్చి4,ప్రభాతవార్త : మత్స్యకార విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం స్పందన కార్యక్రమంలో బిజెపి నమామి గంగి రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌కు వినతిపత్రం అందించారు.నెల్లూరు జిల్లా విడవలూరు మండలం మత్స్యకార గ్రామాల్లో పాఠశాల సమయానికి బస్సు సౌకర్యం లేనందున విద్యార్థులలో డ్రాప్‌ఔట్స్ పెరుగుతున్నా యని, 23 గ్రామాలకు గాను రామతీర్థం,వావిళ్లలలో మాత్రమే హైస్కూల్‌లు ఉన్నాయి.పోన్నపూడి పెద్దపాలెం కేంద్రంగా పాఠశాల సమయానికి బస్సు సౌకర్యం సరిగా లేనందున బాలబాలికలు పాఠశాలకు నడిచి వెళ్తున్నారు.తిరిగి వచ్చే సమయంలో బస్సు సౌకర్యం సరిగా లేదు.విద్యార్థులు చదువులను దృష్టిలో పెట్టుకుని స్కూల్ సమయానికి అనుకూలంగా ప్రత్యేక ఏర్పాటు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు.

వివోఏ సునీత అవినీతిపై చర్యలు తీసుకోండి

నెల్లూరు అర్బన్,మార్చి4,ప్రభాతవార్త : తోటపల్లి గూడూరు మండలం నరకూరు గ్రామంలో 7పొదుపు గ్రూపులు ఉన్నాయి.ఆశ్విని,కల్పనా,శాంతి,భారతి,స్పందన,స్మైలీ,చైతన్య,ఈ గ్రూపులకు వివోఏగా సునిత పొదుపు గ్రూపు సభ్యుల నుండి అక్రమంగా వడ్డీల పేరుతో వసూలు చేసిందని సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో స్పందన కార్యక్రమానికి బాధితులు వచ్చి వినతిపత్రం అందించడం జరిగింది.అశ్విని గ్రూపుకు 20లక్షల రూపాయలు మంజూరు చేయగా పాతఅప్పులకు వడ్డీ 6,47,241రూ తగ్గించి 13,52,759రూపాయలు మాత్రమే సభ్యులు తీసుకోవాలని తీర్మానంలో నమోదు చేశారు.కానీ సభ్యుల నుండి వడ్డీ రూపంలో అక్రమంగా 7గ్రూపుల్లో వీవోఏ సునిత చేసిన అవినీతిపై పలుమార్లు వినతిపత్రాలు ఇవ్వగా పిడిఆర్డిఏకి సమస్య అప్పగించారని కానీ పిడి,ఎసి,శ్రీనివాసులు తోటపల్లి గూడూరు ఏపీఎం,వివోఏ విచారణ నిర్లక్ష్యం చేస్తున్నారని కేవలం గ్రామంలో ఇద్దరు విషయంలోనే ఒకటి 1,19,870రూపాయల అవినీతి జరిగిందంటే మిగిలిన 7గ్రూపుల్లో 70మందిపై ఎంతమోసం జరుగుతున్నా పీడి ఇంత నిర్లక్ష్యం వహించడం పలు అనుమానాలకు దారితీస్తుందని కోరారు.కావున పొదుపులో జరిగిన అవినీతిపై ఆలస్యం కాకుండా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

శేషవాహనం పై కళ్యాణ వేంకటేశ్వరస్వామి

బుచ్చి మార్చి 4 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీరామకృష్ణా నగర్‌లో వెలసియున్న శ్రీ కళ్యాన వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు శేషవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమాలను కమీటి వారు పర్యవేక్షించారు.

ఐటీడీఏపీఓ అవినీతిపై విచారణ జరపండి

నెల్లూరు అర్బన్,మార్చి4,ప్రభాతవార్త : నెల్లూ

రామానాయుడి కుటుంబాన్ని పరామర్శించిన సోమిరెడ్డి.

కలిగిరి, మార్చి04, ప్రభాతవార్త:మాజీ వింజమూరు సొసైటీ అధ్యక్షులు జోన్నలగడ్డ రామానాయుడి కుటుంభాన్ని టిడిపి పోలిట్‌బ్యూరో సబ్యులుసోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరామర్శించారు. సోమవారంమండల, స్తానిక టిడిపి నాయకులతోకలసి సోమిరెడ్డి రామానాయుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం రామానాయుడుడన్నారు. ఆయనతో తెలుగుదేశంకుటుంబానికి విడదీయరరాని అనుబందం ఉందన్నారు. నాటిసమకాలిన రాజకీయాలలో క్రియాశీలకంగా పార్టీని నడిపిన నిస్వార్ధపరుడన్నారు. రామా నాయుడుకుటుంబానికి తెలుగుదేశం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.సోమిరెడ్డి వెంట కటిడిరి పార్టీఅధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి,పార్టీ సీనియర్‌నాయకులు చంద్రమౌళి ,కొండాపురం మండల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

గీతామయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షల అట్టలు పంపిణీ

బిట్రగుంట, మార్చి 4 ప్రభాతవార్త : బోగోలు మండలం పాతబిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గీతామయి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత తమ్మినేని పాండు ఆర్థిక సహకారంతో 400 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి అట్టలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారిణి జయమ్మ మాట్లాడుతూ గీతామయి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కావలి నియోజకవర్గంలోని 2 వేల 200 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అట్టలను వితరణగా అందించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకరావు దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కృషి చేసి జిల్లాలోనే తమ పాఠశాల గుర్తింపు పొందడం గర్వంగా వుందన్నారు. సరస్వతి సమస్తుధ్యం మండల కమిటీ చైర్మన్ ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 20 కళల జిల్లా ఉపాధ్యక్షుడు కె.ప్రసాద్‌రెడ్డి, గీతామయి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత తమ్మినేని పాండు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెతుకు రమేష్ పార్టీవదేహానికి నివాళులర్పించిన అళహరి

బిట్రగుంట, మార్చి 4 ప్రభాతవార్త : మహిళా నాయకురాలు మెతుకు రాజేశ్వరి భర్త మెతుకు రమేష్ సోమవారం అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కావలి నియోజకవర్గ జనసేన పార్టీ అళహరి సుధాకర్ బోగోలు మండలంలోని బిట్రగుంట నివాసానికి వెళ్లి రమేష్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రమేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుడు మెతుకు రమేష్ కుటుంబానికి అండగా వుండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సురేష్, కృష్ణయ్య, కొండయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కావలిలో జగనన్న మహిళా మార్ట్ ప్రారంభం

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : మహిళా ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కావలి పురపాలక సంఘంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం కావలి కచ్చేరిమిట్ట రోడ్డు ఫైరాఫీసు ప్రాంతంలో అన్నక్యాంటీన్‌లో జగనన్న మహిళా మార్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మెప్మా రాష్ట్ర మిషన్ డైరెక్టర్ జి.విజయలక్ష్మిలు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని కమిషనర్ తెలిపారు. వారి చేతుల మీదుగా జగనన్న మహిళా మార్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపాల్టీ వార్డు ఇన్‌చార్జులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొనాలని కమిషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

డిబిఎస్ కళాశాలలో టెక్ మహేంద్ర క్యాంపస్ సెలక్షన్స్

కావలి రూరల్, మార్చి 4 ప్రభాతవార్త : కావలి సమీపంలోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం చెన్నైకి చెందిన ప్రముఖ బహుళ జాతీయ ఐటి కంపెనీ టెక్ మహేంద్ర క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించింది. ఈ సందర్భంగా టెక్ మహేంద్ర హెచ్‌ఆర్ మేనేజర్ వసంత్ మాట్లాడారు. విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించినప్పుడే విద్యార్థికి ఉద్యోగ సాధన సులభమౌతుందన్నారు. డిబిఎస్ కళాశాలలో తమ కంపెనీ నిర్వహించిన రెండు రౌండ్ల పరీక్షలలో 55 మంది నాల్గవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరికి గ్రూప్ డిస్కషన్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించగా వారిలో 15 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశామన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మంచి వార్షిక వేతనంతో నియామక పత్రాలు అందజేస్తామన్నారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడుతూ విద్యతో పాటు ఉద్యోగ కల్పన కూడా డిబిఎస్‌కే సాధ్యమన్నారు. తమ కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థులకు ప్రముఖ బహుళ జాతీయ ఐటి కంపెనీ టెక్ మహేంద్రలో ఉద్యోగ అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ తమ కళాశాలకు బహుళ జాతీయ కంపెనీలను ఆహ్వానించి విద్యార్థులకు ఉద్యోగ కల్పన చేయడమే కళాశాల ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎవో జి.రమేష్‌బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.సురేష్‌కుమార్, డాక్టర్ శ్రీలత, యన్.వి.కిషోర్, అన్ని విభాగాలధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బిసి సభను విజయవంతం చేయండి

సీతారామపురం మార్చి 4 ప్రభాతవార్త : మంగళగిరిలోని నాగార్జున యూనివర్సిటీ నందు మార్చి 5 వతేదిని నిర్వహించే బిసి డిక్లరేషన్ సభను విజయంతం చేయాలని కుమ్మర శాలివాహన సాధికర సమితి జిల్లా అధ్యక్షులు ఆలూరి వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన విలేకర్లతో మాట్లాడుతు రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగే బిసి జయహో డిక్లరేషన్ సభ నిర్వహించడం జరుగుతుందని ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోపాటు ,టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ హాజరౌతున్నట్లు వారు తెలిపారు. బిసి కులసంఘలాతోపాటు జిల్లాలోని కుమ్మరి శాలివాహన సంఘ సోదరులు హాజరు కావాలని కోరారు.

మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డే

సీతారామపురం మార్చి 4 ప్రభాతవార్త : రాష్ట్రంలోని పేద ప్రజల గుండెల్లో వైఎస్ఆర్‌సిపి చరగని ముద్రవేసుకుందని మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి ,రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పి.సి అల్లూరు రాజులు పేర్కున్నారు.సోమవారం సీతారామపురంలోని పి.సి అల్లూరు రాజు నివాసంలో మండలంలోని వైసిపి కార్యకర్తలతో వారు సమావేశం అయ్యారు.అనంతరం వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు ఆయనను మరోసారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిస్తాయని అన్నారు. ఆయన చేసిన ప్రతిపని ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని నియమించడం శుభపరిణామం అని జిల్లా మొత్తం విజయసాయిరెడ్డికి అనుచర వర్గం ఉందని తద్వారా వైసిపి విజయం నల్లేరు మీద నడకలా సునాయాసం అవుతుందని అన్నారు.రానున్న ఎన్నికలలో వైసిపి విజయానికి ప్రణాళికలను రూపొందించడానికి కార్యకర్తలతో చర్చించామని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరపతయ్య,వైసిపి మాజీ కన్వనర్ పాణం రమణయ్య, మాజీ సర్పంచ్ వేనాటి సుధాకర్‌నాయుడు, యూత్ ప్రధాన కార్యదర్శి కల్లూరు రాజారెడ్డి,మండల యూత్‌నాయకుడు బోరు బాస్కర్‌రెడ్డి,వైసిపి సీనియర్‌నాయకులు అబ్బిరెడ్డి,మౌళాలి, పీరా తదితరులు పాల్గొన్నారు.

పోలంరెడ్డి పరామర్శలు

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :కోవూరులోని కొత్తూరు రోడ్డులో నివాసం ఉంటున్న సీనియర్ టీడీపీ నాయకులు మనుబోలు మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ మేరకు సోమవారం కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మల్లారెడ్డి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై వాకబ్ చేసి ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సుధీర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

టీడీపీ నేతలను వేధిస్తున్న పోలీసులు

నెల్లూరు మార్చి 4, ప్రభాతవార్త-వైద్యం : పోలీసులను అడ్డంపెట్టుకుని టీడీపీ నేతలను, వైసీపీ ప్రభుత్వం వేధిస్తోందని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి విమర్శించాడు. సోమవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో రాంజీనగర్‌లో నివాసం ఉంటున్న టీడీపీ మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి నివాసంలో చేజర్ల విలేఖరులతో మాట్లాడాడు. ఇంట్లో ఉదయం 5గంటలకి పోలీసులు ఆమె ఇంటిలో చొరబడి బీరువాలు పగులగొట్టి, వస్తువులను గందరగోళం చేసి భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నాడు. అలాగే అనేకమంది టీడీపీ మద్ధతుదారులు నివాసాలపై కూడా పోలీసులు దాడులు చేశారని ఆయన ఆరోపించాడు. ఒకరిని భయపెడితే మిగతా అందరూ కూడా భయపడతారనే వైసీపీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పోడుతోందని మండిపడ్డాడు. అధికారులు కూడా ప్రభుత్వం చెప్పిందని గుడ్డిగా చెయ్యకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నాడు. ఈ సమావేశంలో తాళ్ళపాక అనూరాధ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బాలికలు విద్యనభ్యసించాలి

కావలి రూరల్, మార్చి 4 ప్రభాతవార్త : సమాజంలో బాలికలు ఉన్నత విద్యనభ్యసించి జీవితంలో ఎదగాలని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి ముసునూరులోని ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలైన గిరిజన బాలికలు ఇష్టంతో చదివి 10వ తరగతిలో 500 మార్కులు తగ్గకుండా మంచి ఫలితాలు సాధించాలన్నారు. మరో అతిధి గిరిజన బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌సుధాకర్ మాట్లాడుతూ బాలికలు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమానికి గురుకుల గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతరం మానసిక ఒత్తిళ్లకు గురికావద్దు

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : :ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు నిరంతర వివిధ ఒత్తిళ్లకు లోనవుతున్నారని, మితిమీరిన పోటీ వాతావరణం వలన విద్యార్థినీ, విద్యార్థులు మానసిక ఒత్తిళ్ళకు గురవుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని డాక్టర్ ఏ. సహజ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో సోమవారం ఉమెన్ ప్రొటెక్షన్ సెల్, బీసీసీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు హార్మోన్ల సమతుల్యం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిళ్లకు లోనైన సందర్భంలో ఈ కారణంగా వారికి ఆరోగ్య సమస్యలు అధికమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యంగా యుక్త వయస్సులో ఉండే స్త్రీలకు రుతు చక్రం మార్పులకు లోనై పీరియడ్స్ కూడా సక్రమంగా రాకపోయే పరిస్థితి ఉత్పన్నం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థిని, విద్యార్థులు మానసిక ప్రశాంతత కోసం ధ్యానం, యోగా, శారీరక వ్యాయామం, నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కారణంగా టెస్టో స్టెరాన్, ఈస్ట్రోజన్ హార్మోన్లలో అపమతుల్యతను అరికట్టి సంపూర్ణ ఆరోగ్య పొందగలరని వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కెజ సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి ఇటువంటి సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, సెక్రటరీ ఎన్. సుధాకర్‌రెడ్డి, కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె. విజయ, ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ చక్రపాణి , అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఘనంగా లైన్‌మ్యాన్ దినోత్సవం

నెల్లూరు మార్చి 4, ప్రభాతవార్త-వైద్యం : నగరంలోని విద్యుత్‌భవన్‌లోని స్కాడా భవనంలో లైన్‌మ్యాన్ దినోత్సవాన్ని సోమవారం నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏ సోమశేఖర్‌రెడ్డి ఘనంగా నిర్వహించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి విజయన్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ విద్యు త్ సంస్థకు ఆపరేషన్, మెయింటినెన్స్ సిబ్బంది మూల స్థంభాలన్నాడు. ప్రతి ఏడాది జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా మార్చి 4ని లైన్‌మ్యాన్ దినోత్సవంగా పరిగణించబడుతుందన్నాడు. సిబ్బంది ఉద్యోగాన్ని జాగ్రత్తతో చేయాలని ఆయన సూచించాడు. ఒక బ్రేక్‌డౌన్ వచ్చిందంటే అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నాడు. ఎప్పటికప్పుడు ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తే వారి కుటుంబవ్యవస్థ కూడా బాగుంటుందని ఆయన పేర్కొన్నాడు. అందరి కుటుంబాల్లో వెలుగులు నింపేది లైన్‌మ్యాన్‌లేనన్నాడు. సిబ్బంది ఫీల్డ్‌లో పనిచేస్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజయన్ సూచించాడు. అనంతరం టౌన్‌లోని పలు డివిజన్ల సెక్షన్లలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభను కనపరచిన లైన్‌మ్యాన్‌లకు ఉత్తమ సేవా పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీధర్, మధుసూదన్‌రెడ్డి, కిరణ్, ఆయా డివిజన్లలోని అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎహెచ్‌ఎగా సరస్వతీశ్వేత

సీతారామపురం మార్చి 4 ప్రభాతవార్త : మండలంలోని అయ్యవారిపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలో ఎహెచ్ ఎగా సరస్వతీశ్వేత సోమవారం బాధ్యతలు చేపట్టా రు. ఎంపిడిఓ అబ్దుల కలాం అజాద్‌ను కలిసి బాధ్యతల స్వీ కరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం అయ్య వారిపల్లి రైతు భరోసా కేంద్రంలో బాధ్యతలు చేపటా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పశువైద్యాధికా రుల ఉన్నతాధికారుల సూచనలను ఆదేశాలను పాటిస్తు అయ్యవారిపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని పాడి రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. పాడిరైతులకు అందుబాటులో ఉంటు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు పూర్తి స్థాయిలో అందేలా కృషి చేస్తానని అన్నారు. రైతు భరోసా కేంద్రం పరిధిలోని పాడి పశువుల ఆరోగ్య సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తామని అన్నారు.

మాజీ కౌన్సిలర్ కోనంకి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన కావ్య కృష్ణారెడ్డి

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : కావలి పట్టణం పాతపూరుకు చెందిన మాజీ కౌన్సిలర్ కోనంకి మాలకొండయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని టిడిపి కావలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కావ్య వెంట టిడిపి 5వ వార్డు ఇన్‌చార్జ్ చిలకపాటి శ్రీనివాసులు, 4వ వార్డు ఇన్‌చార్జ్ మద్దూరి వెంకట కృష్ణ, 7వ వార్డు ఇన్‌చార్జ్ పాపనబోయిన సురేష్, 6వ వార్డు ఇన్‌చార్జ్ జంపాని ప్రసాద్, జనిగర్ల మనోహర్ యాదవ్, ఉప్పాల శీనయ్య, వేలమూరి రమణారెడ్డి, ఉప్పాల కార్తీక్, మక్కే మధు, బొంతా సాయి, ఉప్పాల శ్రీను గౌడ్, బూసి రవి, కాకు మధు,ధన్యాసి మనోజ్, చల్లా అఖిల్, వింతా నారపరెడ్డి, కల్లగుంట కొండారెడ్డి, మోటిపల్లి వెంకట్రావు, కొర్సిపాటి రవీంద్రరెడ్డి, చిలకపాటి వినోద్‌కుమార్, చిలకపాటి వెంకట శేషయ్య, మోర్ల సురేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కావ్య కృష్ణారెడ్డిని సత్కరించిన ఉదయగిరి టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్

కావలి, మార్చి 4 ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సోమవారం టిడిపి అసెంబ్లీ కావలి నియోజకవర్గ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నివాసానికి విచ్చేశారు. కావ్యను దుశ్శాలువాతో సత్కరించి పూలబొకె అందజేసి అభినందించారు. ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా...కాకర్ల సురేష్

వరికుంటపాడు,మార్చి 4,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిషలు పాటు పడుతున్న ప్రతి కార్యకర్త కు తాను అండగా ఉంటానని ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు.సోమవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి లో ఉన్న పార్టీ కార్యలయంలో ఆయన కార్యకర్తలు,నేతలతో సమావేశమైయ్యారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాతగా పలకరిస్తు మచ్చటించారు.పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన పై ఉంచిన నమ్మాకాన్ని నిలబెట్టుకుంటూ,నియోజకవర్గంలో టిడిపి నాయకులు,కార్యకర్తలను కలుపుకుపోయి,రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.తాను విజయం సాధిస్తే ఉదయగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు పార్టీ విజయం కోసం కష్టపడి పని చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమములో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని మరలా సియం చేద్దాం

రాపూరు,మార్చి4ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ద్వారా మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తిరుపతి జిల్లావైసిపి ఆధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త,రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కోరారు. మండల కేంద్రమైన రాపూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో బాగంగా రాపూరులోని కాపు వీది, చాకల వీది, పడమర వీది, కుమ్మర వీది,వాటర్ ట్యాంక్,కోత్తపేట,తొమ్మలదొడ్డి ప్రాంతలలో రాంకుమార్ రెడ్డి ప్రతి ఇంటికి వెల్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షమ్ర కార్యక్రమాలను వివరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగడచిన 5 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, లక్షల కోట్ల రూపాయిలను ప్రజలకు నేరుగా వారి ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. ఇటువంటి ముఖ్యమంత్రి మరో మారు ప్రతి ఒక్కరు గెలిపించాలని కోరారు. నేదురుమల్లి వెంట స్థానకి సంస్థల యంఎల్‌సీ మేరిగ మురళీధర్,వైసిపి సీనియర్ నాయకులు బత్తినపట్టాభి రామి రెడ్డి, పాపకన్ను మధుసూధన్ రెడ్డి, వైసిపి మండల కన్వినర్ పాపకన్ను దయాకర్ రెడ్డి, జెసిఎస్‌కన్వినర్ దందోలు నారాయణ రెడ్డి,సర్పంచ్ భూపతి జయమ్మ, యంపీటీసి ఏటూరు గౌరి,తిరుపతి పార్లమెంట్‌మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాధర్ భాషా,పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,ఏటూరు మురళీమోహన్ రెడ్డి, ఏటూరు విజయశేఖర్ రెడ్డి,సచివాలయం కన్వినర్‌లు మాదమాల పిచ్చి రెడ్డి,దమ్మయి రమణయ్య,గుండు రాఘవయ్య, భూపతి జయరామయ్య, బొమ్మిరెడ్డి రమణా రెడ్డి, యంపీడీఓ గంగయ్య,పంచాయితీ కార్యదర్శి శ్రీని వాసు లు,గ్రామ సచివాలయంసిబ్బంది,మండలంలోని వివిధ శాఖల అధికారులు,గ్రామ వాలంటీర్లు తదితరు లున్నారు.

మహిళకు వరం ఉజ్వల గ్యాస్

నెల్లూరు మార్చి 4, ప్రభాతవార్త-వైద్యం మహిళలు క్యాన్సర్ బారినపడకుండా ఉండేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకాన్ని అర్హులైన వారందరూ పొందవచ్చని భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వి హర్షవర్ధన్ సూచించాడు. సోమవారం నగరంలోని బాలాజీనగర్ పరిధిలోని భారత్ గ్యాస్ ఎజెన్సీలో ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్‌ని అర్హులైన లబ్దిదారులకు హర్ష వర్ధన్ అందచేశాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా కార్యదర్శులు బొర్రు అంకయ్య, సాయి శ్రీనివాస్, బీజేపీ నాయకులు, లబ్దిదారలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామం పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ బి. విజయశ్రీ ఆకస్మికంగా తనికీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు తప్పక ఉండాలన్నారు. అదేవిధంగా విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి రమేష్, తదితరులు ఉన్నారు.

కలిగిరి శివాలయంలో 8నుండి మహాశివరాత్రి వేడుకలు

కలిగిరి, మార్చి 4, ప్రభాతవార్త; మహాశివరాత్రి సందర్భంగా కలిగిరిలోని శ్రీ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర దేవస్తానమునందు రెండురోజులపాటు మహాశివరాత్రి ఉత్సవములు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త సుద్దల శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 8వ తేదీఉదయం 6గంటలనుండ 12గంటలవరకు అభిక్షేక కార్యక్రమములు,12నుండి రాత్రి11గంటల వంకూ సామూహికా పూజా కార్యక్రమములు నిర్వ హించబడుతాయన్నారు. రాత్రి 1 గంటలకు శ్రీపర్వత వర్ధినీ దేవి సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణం కార్యక్రమం అనంతరం గ్రామ ఉత్సాహం నర్వహించబడు తుందన్నారు. ఈ సందర్భంగా అదేరోజు రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. 9వతేదీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అదేవిధంగా కలిగిరిమండలంలోని శిద్దనకొండూరు, చిన్నఅన్నలూరు కాలభైరవ ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగనున్నాయని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పోతుగంటి అలేఖ్య

కావలి, మార్చి 4 ప్రభాతవార్త కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్యను తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు సోమవారం ప్రకటించారు. ఆ మేరకు ఆమెకు నియామకపు ఉత్తర్వులు పంపారు. కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ఎయంసి చైర్మన్, వైశ్య నేత గ్రంధి యానాదిశెట్టి కూతురు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్యను ఈ పదవికి నియమించడంతో పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. పలు రంగాల్లోని వారు ఆమె నివాసానికి వెళ్లి దుశ్శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

క్లైమ్‌ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : ప్రతి బీఎల్‌వో వారి వారి పరిధిలో వచ్చిన క్లైమ్‌ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగుచొరవ తీసుకోవాలని తహసీల్దార్ విజయశ్రీ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన ప్రతి క్లైమ్‌ను నిశితంగా పరిశీలించాలన్నారు. అదేవిధంగా వేరే ప్రాంతంలో ఓటు ఉన్నా కూడా మరలా కొంతమంది కొత్త ఓటు కోసం నమోదు చేస్తున్నారని, అటువంటి విషయాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించాలన్నారు. వేరే ప్రాంతంలో ఉన్న ఓటును ప్రస్తుతం వారు నివశిస్తున్న ప్రాంతానికి మార్చుకోవాలంటే ఫారం-8ను ఉపయోగించుకునేలా వారిలో అవగాహన పెంచాలన్నారు. బీఎల్‌వోల వారీగా క్లైమ్‌లపై సమీక్షించారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధుసూదన్‌రావు, రవికుమార్, ఆర్ఐ రమణయ్య, తదితరులు ఉన్నారు.

పాఠశాల మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : కోవూరు మండలంలో పోలింగ్ బూత్‌లు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల విద్యా శాఖ అధికారి రహీమ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ ప్రస్తుతం నాడు-నేడు ఎస్ఎంఎస్ ఖాతాల్లో ప్రభుత్వం నుంచి నిధులు రావడం జరిగిందని, ఆ నిధులతో పోలింగ్ బూత్‌లు ఉన్న పాఠశాలల్లో ఏమైనా మౌలిక వసతులు అసంపూర్తిగా ఉంటే అటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఈ వో-2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌బీలు ఉన్న పాఠశాలల్లో ప్రతి ప్రాధానో పాధ్యాయుడు ఆర్ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇందులో స్మార్ట్ టీవీ , ఐఎఫ్‌బీలు ప్రతి పాఠశాలలో ఎంతసేపు పనిచేశారో సులువుగా తెలుసుకునేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని యాప్‌ల ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. అదేవిధంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వారి వారి పరిధిలో ఉన్న పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేపట్టేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా టోఫెల్‌పై కూడా విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి, వెంకటేశ్వర్లు నాయుడు, లక్ష్మీప్రసన్న, ప్రసాద్‌రెడ్డి, శ్రీహరిలు పలు సూచనలు చేశారు.

సూరా వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న వేమిరెడ్డి, ఆనం

సంగం మార్చి 4 ప్రభాతవార్త సూరా శ్రీనివాసులురెడ్డి కుమారుడు వివాహమహోత్స వేడుకలలో భాగంగా జరిగిన రిసెప్షన్ కార్యక్రమంలోగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ,గూటూరు కన్నబాబు పాల్గొన్నారు . సిద్దీపురం గ్రామంలో జరిగిన రిసెప్షన్‌లో పాల్గొని వారు వదువరులను ఆశీర్వదించారు. నూతన వధువురులైన డాక్టర్ సూరా యాచేంద్రకుమార్‌రెడ్డి, డాక్టర్ అబిజ్ఞారెడ్డి లను అక్షింతలు వేసి వారు ధీవించారు. ఈ సందర్భంగా అభిమానులు ఆనం రామానారాయణరెడ్డిని. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గజమాలలతో ఘనంగా సన్మానించారు.

వెంగల్‌రావునగర్ హైస్కూల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఉదయగిరి,మార్చి4,ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలోని పలు గ్రామాలలో గల హైస్కూల్లలో విద్యార్థులు ఫేర్వల్‌పార్టీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మండలంలోని వెంగల్‌రావునగర్‌గ్రామ హైస్కూల్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె నూర్‌జహాన్ మాట్లాడుతూ స్కూల్ దశలోని విద్యార్థులు తమ ఉన్నత విద్యల కోసం కాలేజ్‌స్థాయి లోకి వెళ్లినప్పుడు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి సమాజంపట్ల బాధ్యత కలిగి నడుచుకోవాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుమీదే దేశం యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉంటుం దని,దేశానికి మంచిపేరు తెచ్చే విధంగా ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటపాటలతో అలరించారు. విద్యార్థుల కొరకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా ఏర్పాటుచేసి వారికి రాబోయే భవిష్యత్తుకు బెస్టాఫ్లక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి శ్రీనివాసులు,వెంగలరావు,ఉపాధ్యాయులు భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి లోటు లేకుండా చూడండి : విక్రమ్‌రెడ్డి



మర్రిపాడు, మార్చి4,ప్రభాతవార్త : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని తిరునాళ్ళతిప్ప వద్దనున్న దుర్గా మల్లేశ్వరస్వామి (కాశీనాయన ఆశ్రమం) దేవస్థానంలో ఈనెల 8వ తదేఈ నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్స వానికి వేలాది మంది భక్తులు వస్తారని, వారికి నిర్వాహకులు ఎలాంటి లోటు లేకుండా చూడాలని ,అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొనానఱు. సోమవారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో మహాశివరాత్రి కళ్యాణమహోత్సవ ఆహ్వాన పత్రికను నిర్వాహకులు తీసుకెళ్ళగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూఈనెల 8వ తేదీ ఉదయం 5గంటలకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, గణపతి పూజ కార్యక్రమాలతో పూజా కార్యక్రమాలు మొదలవుతాయని, అర్ధరాత్రి 12గంటలకు లింగోద్భవ పూజలు , తెల్లవారుజామున 2గంటలకు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తారని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నదాన కార్యక్రమానికి తమ సొంత నిధులు 2లక్షల రూపాయలు అందచేశారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన తిరునాళ్ళతిప్ప వద్దనున్న దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయానికి వేలాదిమంది భక్తులు వచ్చే అవకాశమున్నందున వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్, పోలీస్ ఇతర శాఖల అధికారుల సహాయ సహకారాలు పొంది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.

నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే

ఆత్మకూరు, మార్చి4,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరంగామారిందని , ఆరోగ్యశ్రీ సేవల కిందకు రాని శారీరక రుగ్మతలకు ఈ పథకం ఆపన్నహస్తంలా నిలుస్తుందని ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొనా న్నారు. సోమవారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో మర్రిపాడు మండలంలోని సింగనపల్లికి చెందిన అనుమాలగుత్తి వెంకటయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 1.20లక్షల చెక్కును వైసిపినాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువ ఉండి వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఆదుకొని వారి ప్రాణాలను కాపాడిందన్నారు. అనుమాలగుత్తి వెంకటయ్యకు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించినట్లు తెలిపారు.

పోలేరమ్మ గుడిలో త్రిశూలం చోరీ

మనుబోలు, మార్చి 4, ప్రభాతవార్త స్థానిక కోదండరామపురం దేవాంగుల వీధిలో పోలేరమ్మ గుడిలో త్రిశూలం అదృశ్యమైంది. గుడి బయట ఉన్న త్రిశూలం కనిపించకపోవడంతో సోమవారం ఉదయం భక్తులు చూసి అవాక్కయ్యారు. ఇది దొంగల పనేనని వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పంచలోహాలతో తయారు చేసిన ఈ విగ్రహాన్ని పముజుల పరందామయ్య శివమ్మ దంపతుల కుమార్తె ఒ.పద్మ దాతృత్వంతో సుమారు రూ.10వేలు ఖర్చు పెట్టి శూలాన్ని పోలేరమ్మకు చేయించారు. త్రిశూలం గుడిముందు గత మూడేళ్లుగా భక్తులకు దర్శనమిస్తుండేది. ఈ తరుణంలో దొంగలు శూలాన్ని అపహరించుకుని వెళ్ళడం భక్తులకు ఆవేదన కలిగించింది.

వెలుగులు నింపని వైఎస్సార్ క్రాంతి పథం

వరికుంటపాడు,మార్చి 4,ప్రభాతవార్త : దారిద్యరేఖకు దిగువన ఉన్నవారిని బ్యాంకు క్రెడిట్ ,సబ్సిడి ద్వారా ఆదాయాన్ని సంపాదించే ఆస్తులను అందించడం ద్వారా ప్రజలను దారిద్ర్య ఎగువకు తీసుకురా వడమే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ,వైఎస్సాఆర్ క్రాంతిపథం లక్ష్యం కాగా వరికుంటపాడు మండలంలో ఆ లక్ష్యం కాస్తా అభాసాపాలు అవుతుంది. మండలంలో 726 సంఘాలు ఉండగా ఆ సంఘాల బలోపేతం కోసం సీసీ లను ప్రభుత్వం ఏర్పాటు చేయగా ,ఆ సీసీ లు ఆడిందే ఆటగా,పాడిందే పాటగా మండలంలో పెత్తనం సాగిస్తూన్నారనే విమర్శలు గుప్పిస్తున్నాయి. సీసీ లు తోడుగా విఓఎలు సైతం వారికి ప్రభుత్వం అప్పగించిన పనిని మరిచి,ఆదాయం వచ్చే పనులు మాత్రమే చేస్తున్నారు. ప్రతి మహిళ కు పోదుపు సంఘాల్లో స్థానం కల్పించి వారి అభ్యున్నతికి సహకరించాల్సిన విఓఎలు ,నెలలు తరబడి నూతన గ్రూపుల ఏర్పాటు కోసం మహళలు విఓఎ ల చుట్టూ ప్రదక్షిణలు చేసిన పట్టించుకోవడం లేదనే బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రూపులకు రుణాలు ఇవ్వడంలో సిబ్బంది తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారనే ఓ బ్యాంకు మేనేజర్ విమర్శించడం కోస మెరుపు....ఏది ఏమైన మండలంలో మహిళలకు ఆర్థిక చేయూతను ఇవ్వాల్సిన వైఎస్సాఆర్ క్రాంతి పథం సభ్యులు తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించడంతో విఫలమయ్యారనే దృక్పదం ప్రజల్లో నెలకొంది...కాబట్టి జిల్లా ఉన్నతాధికారులు వరికుంటపాడు మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి మహిళకు పోదుపు సంఘాల్లో చోటు కల్పించేలా చూడాలనీ స్థానికులు కోరుతున్నారు. ఈ విషయం పై ప్రభాతవార్త ఎపియం వైనారూత్ వివరణ కోరగా తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అర్హులైన వారందరిని పొదుపు సంఘల్లో చేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

నారాయణపై కక్ష సాధింపులు

నెల్లూరు మార్చి 4, ప్రభాతవార్త-వైద్యం టీడీపీ మాజీమంత్రి పొంగూరు నారాయణే లక్ష్యంగా రాజకీయ సాధింపులకు వైసీపీ నేతలు గురిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించాడు. సోమవారం నగరంలోని 5వ డివిజనులో పలుప్రాంతాల్లో శ్రీనివాసులురెడ్డి బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ నివాసంతోపాటు, టీడీపీ నేతల నివాసాల్లో సైతం పోలీసులు దాడులు నిర్వహించారని ఆరోపించాడు. టీడీపీ అధికారంలోకి వస్తుందనే ఆలోచనతోనే జగన్ భయపడి ఈ తరహా దాడులకు చేయిస్తున్నాడని మండిపడ్డాడు. అందులో భాగంగానే మహిళా నేత ముప్పాళ్ళ విజేతరెడ్డి ఇంట్లోకి అక్రమంగా పోలీసులను ఉసిగొల్పారన్నాడు. ఆడవారిపై పోలీసుల పెత్తనం ఏమిటని ఆయన ప్రశ్నించాడు. నారాయణపై ఎన్ని దాడులు చేసినా ఆయన భయపడే ప్రసక్తే లేదన్నాడు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, వెంకురెడ్డి, దర్శి ప్రసాద్, శశికుమార్, బాలిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సర్చ్ వారెంట్స్ లేకుండా దేశం నాయకుల ఇళ్లపై సోదాలు చేయటం దారుణం

నెల్లూరు,మార్చి4 ప్రభాతవార్త-విద్య సర్చ్‌వారెంట్స్ లేకుండా తెల్లవారుజామునుండి తెలుగుదేశం పార్టీ నాయుకలు,మద్దతు దారుల ఇళ్లపై పోలీసులు సోదాల పేరుతో దాడులు చేయటం హేయమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియాప్రతినిధి,నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేములపాటి అజయ్ సూచనలతో నేడు ఈ సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. పోలీసుల తీరు విచారకరమన్నారు. ముందస్తు సమాచారం లేకుండా, వారెంట్స్ లేకుండా పదుల సంఖ్యలో పోలీసులు తెలుగుదేశం మద్దతు దారుల ఇంట్లో సోదాలు చేయటం మంచి పద్ధతి కాదన్నారు. జనసేన-తెలుగుదేశం పార్టీల కలయికకు ప్రజల్లో వస్తున్న ఆదరణచూసి వైకాపా నాయకులుకు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. దీంతోనే తెలుగుదేశం,జనసేన నాయకులను భయభ్రాంతులకు గురిచేసేందుకు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడటం జరిగిందన్నారు. గత సంవత్సరం రోజులుగా వార్‌వన్‌సైడ్ అయిపోయింది. సింహం సింగల్‌గా వస్తుంది అనే ప్రగల్భాలు పలికిన వైకాపా నాయకులకు భయం మెదలైందని ఏద్దేవా చేశారు. నెలూరు నగర నియోజకవర్గంలో వైకాపాకు సరైన అభ్యర్థికూడా లేడని, ఉమ్మడి అభ్యర్థి నారాయణ గెలుపు లాంచనమని అర్థమైన అధికార పక్షం ఇటువంటి తాటాకు చప్పుడ్లు చేపడుతుందన్నారు. ఇప్పటికే వైకాపా ప్రభుత్వం నారాయణ మీద 18 దొంగ కేసులు పెట్టించారని, అయినా ఏమి చేయలేక పోయ్యారన్నారు. గత నెలలో డ్రగ్స్ ఉన్నాయని హడా విడి చేసిన అధికారులు ఏమాత్రం నిరూపించలేకపోయ్యారని గుర్తుచేశారు. నగరంలో బకాలు ఊదిన నాయకులు ఎమ్మెల్యే అనిల్ ప్రస్తుతం ఊరు కూడా వదిలి పోయ్యారని, అధికారులు దీనిని గుర్తుంచుకోవాలన్నారు. కేవలం ఇంకో 40 రోజుల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అధికారులు ఏకపక్షంగా ఉంటే తీర్వ చర్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కార్యదర్శి కృష్ణవేణి, కాపు సంక్షేమసేన అద్యక్షులు సుధామాధవ్, ప్రశాంత్‌గౌడ్, హేమచంద్ర, శరవణ, మనీ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు నగదు బహుమతి అందజేత

ఉలవపాడు, మార్చి 4, ప్రభాతవార్త ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరగగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కందుకూరు ఇమ్ములెవల్స్ మరియు భీమవరం లెవల్స్ జట్టు తలపడగా ఇమ్ము లేవన్స్ జట్టు విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి టోర్నమెంట్ నిర్వాహకులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ ఇంటూరి నాగేశ్వరరావు విజేతగా నిలిచిన కందుకూరుకు చెందిన ఇమ్ము లెవల్స్ జట్టుకు మరియు రన్నర్‌గా నిలిచిన భీమవరం లెవల్స్ జట్లకు ట్రోఫితో పాటు క్యాష్ నగదు అందజేయడం జరిగింది. విజేతగా నిలిచిన జట్టుకు 25 వేలు రూపాయలు, మరియు రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.15వేలు రూపాయలు ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా ప్రోత్సాహంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ పార్టీ అధ్యక్షులు జాజుల రవి, నిర్వాహకులు సీహెచ్ శ్రీనివాసులు, వెంకట రామరాజు, శ్రీనివాసులు, ఇతరులు పాల్గొన్నారు.

కోల్‌గేట్ బిఎప్‌బిఎఫ్ కార్యక్రమంతో ఆరోగ్యంపై అవగాహన

నెల్లూరు,మార్చి4 ప్రభాతవార్త-విద్య తమ సంస్థ ప్లాగ్‌షిప్ ప్రోగ్రాంలో భాగంగా బెస్ట్‌స్మైల్,బెస్ట్ ఫ్యూచర్(బిఎస్‌బిఎఫ్) ద్వారా చిన్నారుల్లో సంపూర్ణ మౌఖిక ఆరోగ్య అవగాహన కల్పించేందుకు కట్టుబడి ఉందని సిపి ఇండియా ఎండి ప్రభా నరసింహన్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక పిఎంఆర్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 1976 లో ఈ ప్రోగ్రాంను ప్రారంభించటం జరిగిందని, అప్పటి నుండి 171 మిలియన్లకు పైగా పిల్లల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయటం జరిగిందన్నారు. విద్యార్థుల్లో మౌకిక సంరక్షణకు అవసరైన అలవాట్లపై కూడా అవగాహన కల్పించటం జరిగిందన్నారు. దీనిని బలపరిచే విధంగా యూనిసెఫ్,భారతదేశం ద్వారా చేప్టే ప్రఖ్యాత నాలెడ్జ్ హబ్‌లతో తమ సంస్థ ఒప్పందం కుదుర్చుకోవటం జరిగిందన్నారు. మౌఖిక ఆర్యోగం, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఇంపాక్ట్-4 న్యూట్రీషణ్ నైపుణ్యాన్ని ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. ఈ భాగస్వామ్యంతో 2025లోగా 10మిలియన్ల పిల్లలను చేరుకోవటనే లక్ష్యంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ మైలు రాయిని అందుకునేందుకు 12రాష్ట్రాలు, 250కంటే ఎక్కువ జిల్లాల్లో 6నుండి 15 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు 25వేలకంటే ఎక్కువ పాఠశాలల్లో అవగాహన కల్పించటం జరిగిందన్నారు. అందరూ తమను ఆదరించాలనిఆయన కోరారు. సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.